సదా స్నేహి, మనస్సు యొక్క స్నేహి, సర్వ సంబంధాల స్నేహి, ఆత్మిక రసాన్ని అనుభవం చేసుకునే అనుభవీ ఆత్మలకు, సర్వ ఖజానాలతో శక్తిశాలిగా ఉండేవారికి, సదా సేవాధారి, అన్ని విషయాలను శక్తిననుసరించి చేస్తాము అని అనడానికి బదులు సదా శక్తిశాలి స్థితిలోకి పరివర్తన చేసుకునేవారికి, విశేషంగా స్నేహి మరియు సమీప సంబంధ ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## క్రొత్త సంవత్సరం యొక్క విశేష సంకల్పం ..... 7-1-85

సదా దాత, భాగ్యవిధాత, అవ్యక్త బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈ రోజు విధాత బాబా తన మాస్టర్ విధాత పిల్లలను కలుసుకోవటానికి వచ్చారు. విధాత బాబా ప్రతి బిడ్డ యొక్క చార్ట్ చూస్తున్నారు. విధాత ద్వారా లభించిన ఖజానాలతో ఎంత వరకు విధాత సమానంగా మాస్టర్ విధాతగా అయ్యారు? జ్ఞాన విధాతగా అయ్యారా? స్మృతి ద్వారా శక్తుల విధాతగా అయ్యారా? గుణాల విధాతగా అయ్యారా? ఆత్మిక దృష్టి మరియు ఆత్మిక స్నేహం యొక్క విధాతగా అయ్యారా? సమయానుసారం ప్రతి ఒక్క ఆత్మకి సహయోగం యొక్క విధాతగా అయ్యారా? నిర్బలులకి మీ శ్రేష్ఠ సాంగత్యం యొక్క విధాతగా, సంపర్కం యొక్క విధాతగా అయ్యారా? అప్రాప్తి ఆత్మలను తృప్తి ఆత్మగా చేసే ఉత్సాహ, ఉల్లాసాలతో నిండిన విధాతగా అయ్యారా? ఇలా బాబా ప్రతి ఒక్కరి మాస్టర్ విధాత యొక్క చార్ట్‌ని చూస్తున్నారు.

విధాత అంటే ప్రతి సమయం, ప్రతి సంకల్పం ద్వారా ఇచ్చేవారు. విధాత అంటే విశాల హృదయులు. సాగరుని సమానంగా ఇవ్వటంలో విశాల హృదయం కలిగినవారు. విధాత అంటే బాబాతో తప్ప ఇక ఏ ఆత్మతో తీసుకునేవారు కాదు. సదా ఇచ్చేవారు. ఎవరైనా ఆత్మిక స్నేహం, సహయోగం ఇచ్చినా ఒకటికి బదులుగా కోటానుకోట్లు ఇచ్చేవారు. బాబా ఇచ్చేవారే కానీ తీసుకునేవారు కాదు. ఒకవేళ ఎవరైనా పిల్లలు తమ పాతవి ఇచ్చినా కూడా వాటికి బదులు ఎంత ఇస్తున్నారంటే ఆ ఇవ్వటం కూడా తీసుకోవటంలోకి మారిపోతుంది. ఇలా మాస్టర్ విధాత అంటే ప్రతి సంకల్పం, ప్రతి అడుగులో ఇచ్చేవారు. విధాత అంటే మహాన్ దాత. విధాతలు సదా ఇచ్చేవారిగా ఉంటారు కనుక సదా నిస్వార్థిగా ఉంటారు. స్వ స్వార్థానికి సదా అతీతంగా మరియు బాబా సమానంగా అందరికీ ప్రియంగా ఉంటారు. విధాత ఆత్మ పట్ల స్వతహాగానే అందరికి గౌరవం యొక్క రికార్డ్ ఉంటుంది. విధాతలు స్వతహాగానే అందరి దృష్టిలో దాత అంటే మహాన్‌గా ఉంటారు.ఇలా ఎంత వరకు విధాతగా అయ్యారు? విధాత అంటే రాజ్యవంశీయులు. బాబా సమానంగా సదా స్నేహం మరియు సహయోగం ద్వారా పాలన ఇచ్చేవారు. విధాత అంటే సదా సంపన్నులు. కనుక స్వయాన్ని తీసుకునేలా ఉన్నానా లేక ఇచ్చేటటువంటి మాస్టర్ విధాతనా అని పరిశీలించుకోండి.

ఇప్పుడు సమయానుసారం మాస్టర్ విధాత పాత్ర అభినయించాలి. ఎందుకంటే ఇప్పుడు సమయం సమీపంగా వస్తుంది అంటే బాబా సమానంగా అవ్వాలి. ఇప్పటి వరకు స్వయమే తీసుకునే భావనతో ఉంటే విధాతగా ఎప్పుడు అవుతారు? ఇప్పుడు ఇవ్వటమే తీసుకోవటం.

Created by Universal Document Converter

ఎంత ఇస్తూ ఉంటారో అంత స్వతహాగానే పెరుగుతూ ఉంటుంది. ఏ హద్దు విషయాలలో తీసుకునే వారిగా అవ్వకండి. ఇప్పటి వరకు మీ హద్దు ఆశలను పూర్తి చేసుకునే కోరికతోనే ఉంటే విశ్వంలో సర్వాత్మల ఆశలను ఎలా పూర్తి చేస్తారు? కొద్దిగా పేరు కావాలి, గౌరవం కావాలి, మర్యాద కావాలి, స్నేహం కావాలి, శక్తి కావాలి, ఇలా ఇప్పటి వరకు స్వార్థిగా అంటే స్వయం కోసం కోరికలు కోరేవారిగా ఉంటే ఇచ్ఛామాత్రం అవిద్యా స్థితిని ఎప్పుడు అనుభవం చేసుకుంటారు? ఈ హద్దు కోరికలు మంచిగా అవ్వనివ్వవు. ఈ కోరికలు కూడా రాయల్ బికారి స్థితి యొక్క అంశం. అధికారి వెనుక ఈ అన్ని విషయాలు స్వతహాగానే ముందుకు వచ్చేస్తాయి. కావాలి, కావాలి అనే పాట పాడటం లేదు కదా? లభించింది, తయారైపోయాము ఇదే పాట పాడుతున్నారు కదా! బేహద్ విధాతలకు ఈ హద్దు ఆశలు మరియు కోరికలు నీడలా వెనుకే వస్తాయి. పొందవలసిందంతా పొందాము అని పాట పాడుతున్నారు కదా ఇక మరలా ఈ హద్దు యొక్క పేరు, గౌరవం, మర్యాద కావాలి అని ఎలా అనిపిస్తుంది? లేకపోతే పాట మార్చుకోండి. విధాతలైన మీకు పంచతత్వాలు కూడా దాసి అవుతున్నాయి. ప్రకృతిజీత్‌గా, మాయాజీత్‌గా అవుతున్నారు వీటి ముందు ఈ హద్దు కోరికలు సూర్యుని ముందు దీపం లాంటివి. మీరు సూర్యునిగా అయిపోయినప్పుడు ఇక దీపాల అవసరం ఏముటుంది? మీకు ఏది కావాలో అది ఎక్కువగా ఇస్తూ వెళ్ళండి అప్పుడు ఆ కోరికతో తృప్తిగా అయిపోతారు. గౌవరం ఇవ్వండి, తీసుకోకండి. మర్యాద ఇవ్వండి,తీసుకోకండి. మీకు పేరు కావాలంటే బాబా యొక్క పేరుని దానం చేయండి. అప్పుడు మీకు పేరు స్వతహాగానే వస్తుంది. ఇవ్వటమే తీసుకోవటానికి ఆధారం. భక్తి మార్గంలో కూడా ఏదైనా వస్తువు లోటుగా ఉంటే ఆ వస్తువు యొక్క ప్రాప్తి కోసం ఆ వస్తువుని దానం చేయిస్తారు ఈ ఆచారం భక్తిమార్గంలో కూడా ఉంది.ఆ ఇవ్వటమే తీసుకోవటం అయిపోతుంది అలాగే మీరు కూడా దాత పిల్లలు, ఇచ్చేటటువంటి దేవతగా అయ్యేవారు. మీ అందరిని శాంతిదేవీలు, ఇచ్చేటటువంటి దేవీలు, సంపత్తి దేవీలు అని మహిమ చేస్తున్నారు. తీసుకునేవారు అని మహిమచేయటంలేదు. కనుక ఈ రోజు బాబా ఈ చార్ట్ చూస్తున్నారు. దేవతగా అయ్యేవారు ఎంతమంది మరియు తీసుకునేవారు ఎంతమంది అని. లౌకిక ఆశలు, కోరికలు సమాప్తి అయిపోయాయి ఇప్పుడు ఈ అలౌకిక జీవితం లో బేహద్ కోరికలు జ్ఞానానికి సంబంధించినవే కదా అని అనుకుంటున్నారు ఇవి ఉండాలి కదా అనుకుంటున్నారు కానీ హద్దు కోరికలు ఉన్న వారు మాయను ఎదుర్కోలేరు. ఇవి అడిగితే లభించే వస్తువులు కాదు, ఎవరినైనా మీరు నాకు గౌరవం ఇవ్వండి లేక గౌరవం ఇప్పించండి అని అడిగితే అసలు ఇలా అడిగి తీసుకునే మార్గమే తప్పు. ఇక గమ్యం ఎలా లభిస్తుంది కనుక మాష్టర్ విధాతగా అవ్వండి అప్పుడు స్వతహాగానే అందరు గౌరవం ఇస్తారు. గౌరవం అడిగేవారు అలజడి అవుతారు కనుక మాష్టర్ విధాత యొక్క గౌరవంలో ఉండండి. నాది-నాది అనకండి. అన్నీ నీవే. మీరు నీది అని అంటే అందరు నీది నీది అంటారు. నాది నాది అనటం ద్వారా లభించినది కూడా పోగొట్టుకుంటారు. ఎక్కడ సంతుష్టత ఉండదో అక్కడ ప్రాప్తి కూడా అప్రాప్తిగా అనిపిస్తుంది. ఎక్కడ సంతుష్టత ఉంటుందో అక్కడ కొద్దిగా లభించినా అన్నీ లభించినట్లు అనుభవం అవుతుంది. కనుక నీది నీది అనటం ద్వారా ప్రాప్తి స్వరూపంగా అయిపోతారు. మీరు ఇక్కడ నూతిలో ఏ మాట అరిస్తే అదే మాట తిరిగి మీకు వినిపిస్తుంది కదా అలాగే ఈ బేహద్ నూతిలో కూడా మీరు మనస్సుతో నాది అంటే అందరి

Created by Universal Document Converter

నుండి కూడా ఆ నాది అనే మాటే వింటారు. మీరు కూడా నాది అంటారు వారు కూడా నాది అంటారు. కనుక మనస్ఫూర్వక స్నేహంతో (కష్టంతో కాదు) నీది అంటే వారు కూడా మనస్సుతో నీది అంటారు. ఈ విధి ద్వారా నాది–నాది అనే హద్దు బేహద్‌లోకి పరివర్తన అయిపోతుంది మరియు తీసుకునేవారిగా ఉండటానికి బదులు మాష్టర్ విధాత అవుతారు. ఈ సంవత్సరం మాష్టర్ విధాతగా అవుతాము అనే విశేష సంకల్పం చేయండి.

సదా మాష్టర్ విధాతలకు, సదా అందరికీ ఇచ్చే భావనలో ఉండేవారికి, దేవతగా అయ్యేవారికి, సదా నీది – నీది అనే పాట పాడేవారికి, సదా అప్రాప్తి ఆత్మలను తృప్తి పరిచేవారికి, సంపన్న ఆత్మలకు విధాత, వరదాత యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## శ్రేష్ఠ భాగ్యవాన్ ఆత్మల ఆత్మిక వ్యక్తిత్వం .... 8-1-85

భాగ్యవిధాత బాబా తన భాగ్యవాన్ పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈ రోజు భాగ్యవిధాత బాబా తన యొక్క శ్రేష్ఠ భాగ్యవంతులైన పిల్లలను చూస్తున్నారు. ప్రతి బిడ్డ యొక్క భాగ్యరేఖ చాలా శ్రేష్ఠమైనది మరియు అవినాశి. అందరు భాగ్యవంతులైన పిల్లలే ఎందుకంటే భాగ్యవిధాత వారిగా అయ్యారు. అందువలనే భాగ్యం మీ జన్మసిద్ధ అధికారం. జన్మసిద్ధ అధికార రూపంలో అందరికి స్వతహాగానే అధికారం లభించింది. అధికారం అందరికి ఉంది కానీ ఆ అధికారాన్ని స్వయం పట్ల మరియు ఇతరుల పట్ల జీవితంలో అనుభవం చేసుకోవటం మరియు చేయించటంలో తేడా వస్తుంది. ఈ భాగ్యం యొక్క అధికారానికి అధికారి అయ్యి ఆ సంతోషం మరియు నషాలో ఉండాలి. మరియు ఇతరులను కూడా భాగ్యవిధాత ద్వారా భాగ్యవంతులుగా చేయటం ఇదే అధికారి స్థితి యొక్క నషాలో ఉండటం. ఎలా అయితే స్థూల ధనంతో సంపన్నంగా ఉన్నవారి నడవడిక మరియు ముఖం ద్వారా ఆ ధనం యొక్క అల్పకాలిక నషా కనిపిస్తుంది. అలాగే భాగ్యవిధాత ద్వారా లభించిన అవినాశి శ్రేష్ఠ భాగ్యమనే సంపత్తి యొక్క నషా నడవడిక మరియు ముఖం ద్వారా స్వతహాగానే కనిపిస్తుంది. శ్రేష్ఠభాగ్యం యొక్క మెరుపు మరియు ఆత్మిక నిశ్చయం విశ్వంలో సర్వాత్మల కంటే శ్రేష్ఠమైనది, అతీతమైనది మరియు ప్రియమైనది. శ్రేష్ఠభాగ్యవాన్ ఆత్మ సదా నిండుగా, నషాలో ఉండేవారిగా అనుభవం అవుతుంది. దూరం నుండి శ్రేష్ఠభాగ్యం యొక్క సూర్య కిరణాలు మెరుస్తూ అనుభవం అవుతాయి. భాగ్యవంతుల భాగ్యమనే ఆస్తి యొక్క వ్యక్తిత్వం దూరం నుండే అనుభవం అవుతుంది. శ్రేష్ఠ భాగ్యవాన్ ఆత్మ యొక్క దృష్టి ద్వారా సర్వాత్మలకు ఆత్మిక వ్యక్తిత్వం అనుభవం అవుతుంది. విశ్వంలో ఎంత గొప్ప రాయల్టీ లేక వ్యక్తిత్వం కలిగిన వారైనా కానీ శ్రేష్ఠ భాగ్యవాన్ ఆత్మ ముందు వినాశీ వ్యక్తిత్వం కలిగిన వారు కూడా ఈ ఆత్మికవ్యక్తిత్వం చాలా శ్రేష్ఠమైనది, అతీతమైనది అని అనుభవం చేసుకుంటారు. ఈ శ్రేష్ఠభాగ్యవాన్ ఆత్మలు అతీతమైనవారు మరియు అలౌకిక ప్రపంచానికి సంబంధించిన వారు అని అనుభవం చేసుకుంటారు. అతీతమైన వ్యక్తులనే భగవంతుని పిల్లలు అంటారు. ఎలా అయితే ఏదైనా కొత్త వస్తువు కనిపిస్తే చాలా స్నేహంతో దానిని చూస్తూనే ఉండి పోతారో అలాగే శ్రేష్ఠ భాగ్యవాన్ ఆత్మలను చూసి చాలా సంతోషిస్తారు. శ్రేష్ఠభాగ్యవాన్ ఆత్మల


Created by Universal Document Converter